తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి


...People Voice | www.siridaily.com

బుధవారం, ఫిబ్రవరి 26, 2025 | సంపుటి-1 సంచిక-76 పేజీలు - 14

The Largest Readers Local Digital Daily







నిరాడంబరులు, అన్నా అంటే నేనున్నా
అని పలికే మంచి మనిషి,
నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ...
వారి అవసరాలను తెలుసుకొని
సహాయ సహకారాలు అందిస్తున్న
మనసున్న మహారాజు

మాజి జడ్.పి.టి.సి, శివ్వంపేట, మెదక్ జిల్లా

శ్రీ పబ్బా మహేష్ గుప్తా గారికి

హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు

నర్సాపూర్ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తలు



# అధికార పార్టీ నోట్ల పంపిణీ!?



ఓటుకు నోటులో పట్టభద్రులు

- మెదక్‌లో వెలుగు చూసిన వైనం
- క్యూలైన్‌లో నిలబెట్టి నగదు పంపిణీ
- అధికార పార్టీ ఇష్టారాజ్యం
- చోద్యం చూస్తున్న ఎన్నికల అధికారులు
- అవాక్కవుతున్న మేధావివర్గం

4

ఎన్నికల కోడ్ కాగితాలకే పరిమితమైంది... ఎన్నికల అధికారులు నిద్రావస్థలో ఉన్నారు.. యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతున్నా... విచ్చలవిడిగా మద్యం, నగదు బహిరంగంగా పంపిణీ చేస్తున్నా అధికారులకు మాత్రం ఇవేమీ పట్టలేదు... అసెంబ్లీ ఎన్నికల కంటే దారుణంగా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ప్రవర్తించిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉంది... ఇదేమి చోద్యం అంటూ ఘాటుగానే విమర్శిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఓటర్లను క్యూలైన్‌లో పెట్టి డబ్బు పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. డబ్బు పంపిణీ విషయం ప్రచారం జరిగినప్పటికీ ప్రతిపక్ష పార్టీ నాయకులు స్పందించకపోవడం విశేషమైతే... ఎన్నికల అధికారి కొలువుంటే పట్టణంలోనే బహిరంగంగా నగదు పంపిణీ జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక రాజకీయ★హస్తం★ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు అధికారుల తీరును పలువురు మేధావులు తప్పుపడుతున్నారు."

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)

తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, ఫిబ్రవరి 26, 2025 | సంపుటి-1 సంచిక-76 పేజీలు - 14
The Largest Readers Local Digital Daily



ఉపాధ్యాయుల గొంతుకగా

## మామిడి సుధాకర్‌రెడ్డి!

సేవే పరమావధిగా..
పోరాడే నేతగా ఎదిగిన వైనం..

6

- బాండ్ పేపర్ ద్వారా హామీల వెల్లడి
- టీచర్స్ ఎమ్మెల్సీగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- నాణ్యమైన సరుకులతోనే ఆహారం తయారు చేయాలి
- విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పర్యవేక్షించాలి
- సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి

12



## మద్యం నిల్వలు!

బెల్టు తీసేందుకు సిద్ధమైన మాఫియా

- ఏడుపాయలకు వచ్చే భక్తులే టార్గెట్
- రూ.కోట్ల దందాకు పక్కా ప్లాన్
- జాతర సాగే మూడు రోజులు మద్యం అమ్మకాలు బంద్
- ఇదే అదునుగా రంగంలోకి వైన్స్ షాప్ యజమానులు
- ఎన్నికల కోడ్ ఉన్నా జాన్ తా నై అంటున్న వైనం
- బెండ్ హౌస్ లు, కిరాణా షాపుల వద్ద గుంతలు తీసి డ్రమ్ముల్లో నిల్వ..!?
- తనిఖీలు నిర్వహించని అబ్కారీ శాఖ అధికారులు

వివరాలు 4లో





## జాతరకు ముస్తాబైన ఏడుపాయల!

- నేటినుంచి ఉత్సవాలు ప్రారంభం
- జాతర కోసం అదనంగా రూ.2 కోట్ల నిధులు
- వెల్లడించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు
- ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి దామోదర
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

8

తెలంగాణ రాష్ట్రంలో జానపదుల జాతరైన ఏడుపాయల శ్రీ వనదుర్గాభవాని మాత ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహిస్తారు. వనదుర్గామాత ఆలయాన్ని విద్యుత్ ద్దీపాలతో ముస్తాబు చేశారు. జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయంలో ఉదయం పంచామృతాభిషేకం, అలంకారం, సహస్రనామ కుంకుమార్చనలతో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయి.

-పాపన్నపేట, (సిరి న్యూస్)

జాతర ఉత్సవాలకు

## అదనంగా నిధులు


- మరో రూ.2 కోట్ల రూపాయలు తీసుకొచ్చా
- 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం
- బిజేపి పార్టీ చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని మేధావులు తిప్పికొడుతున్నారు
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

14



తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
స్వాగతం
సుస్వాగతం
శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానము
"రాష్ట్ర ప్రభుత్వంచే టూరిజం" పండుగ గా గుర్తింపబడిన
ఏడుపాయల జాతర
గ్రా॥ నాగ్సాన్‌పల్లి మం॥ పాపన్నపేట్ జి॥ మెదక్
మహాశివరాత్రి ఉత్సవముల ఆహ్వానము
మహా శివరాత్రి
తేది : 26-02-2025
బుధవారము
బండ్లు తిరుగుట
తేది : 27-02-2025
గురువారము
రథోత్సవము
తేది : 28-02-2025
శుక్రవారము
ఇట్టి ఉత్సవముల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో
పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు

# అధికార పార్టీ నోట్ల పంపిణీ!?

## ఓటుకు నోటులో పట్టభద్రులు



- మెదక్‌లో వెలుగు చూసిన వైనం
- క్యూలైన్‌లో నిలబెట్టి నగదు పంపిణీ
- అధికార పార్టీ ఇష్టారాజ్యం
- చోద్యం చూస్తున్న ఎన్నికల అధికారులు
- అవాక్కవుతున్న మేధావివర్గం



(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్) ఎన్నికల కోడ్ కాగితాలకే పరిమితమైంది...ఎన్నికల అధికారులు నిద్రావస్థలో ఉన్నారు..యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతున్నా...విచ్చలవిడిగా మద్యం, నగదు బహిరంగంగా పంపిణీ చేస్తున్నా అధికారులకు మాత్రం ఇవేమీ పట్టలేదు...అసెంబ్లీ ఎన్నికల కంటే దారుణంగా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ప్రవర్తించిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉంది...ఇదేమి చోద్యం అంటూ ఘాటుగానే విమర్శిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఓటర్లను క్యూలైన్‌లో పెట్టి డబ్బు పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. డబ్బు పంపిణీ విషయం ప్రచారం జరిగినప్పటికీ ప్రతిపక్ష పార్టీ నాయకులు స్పందించకపోవడం విశేషమైతే...ఎన్నికల అధికారి కొలువుంటే పట్టణంలోనే బహిరంగంగా నగదు పంపిణీ జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక రాజకీయ *హస్తం* ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు అధికారుల తీరును పలువురు మేధావులు తప్పుపడుతున్నారు...

మెదక్ జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో మంగళవారం నాడు అధికార పార్టీకి చెందిన నేతలు కొందరు పట్టభద్రుల ఓటర్లను పిలిపించుకొని ఒక్కో అభ్యర్థికి నగదు పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. సుమారు 200-300 మంది పట్టభద్రులను ఆహ్వానించి వారికి విందు ఏర్పాటు చేసి అధికార పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరినట్లు తెలిసింది. అందులో భాగంగానే అధికార పార్టీ నేతలు ముందుండి ఓటరు లిస్టు ప్రకారంగా ఒక్కో ఓటరుకు రూ.2వేల వరకు నగదును అందించినట్లు సమాచారం. అయితే కొందరు పట్టభద్రుల ఓటర్లు కొందరు ఓటరు స్లిప్పులు తేకపోవడంతో రభస జరిగినట్లు తెలిసింది. దీంతో కొద్దిసేపు వారిమధ్య వాగ్వివాదం చెలరేగడంతో కొంతమంది అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు తెలిసింది. మెదక్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పట్టభద్రులు కూడా ఈ విందుకు హాజరైనట్లు సమాచారం.

### క్యూలైన్‌లో నిలబెట్టి నగదు పంపిణీ


సమాజాన్ని ఉద్ధరించాల్సిన మేధావివర్గం ఓట్లు వేయడానికి క్యూలైన్‌లో నిలబడినట్లుగా తమ ఓటును తాకట్టు పెట్టే విధంగా క్యూలైన్‌లో నిలబడి మరీ నగదును తీసుకోవడం దారుణమైన విషయంగా పలువురు మేధావులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రచార సమయంలోపు సాదారణంగా సమావేశం నిర్వహించి ఓటు అడగడం సహజమే అయినప్పటికీ తమనేం చేస్తారనే ధీమాతో అధికార పార్టీ నేతలు నగదును పంపిణీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు సమాధి కట్టినట్లేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిద్రావస్థలో ఎన్నికల అధికారులు

మెదక్ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా మద్యం, నగదు పంపిణీ జరుగుతున్నా తమకేమీ పట్టనట్లుగా ఎన్నికల అధికారులు ప్రవర్తించిన తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైస్‌మిల్లు అసోసియేషన్ భవనాన్ని వేదికగా చేసుకొని నగదు పంపిణీ జరుగుతుందని అధికారులకు సమాచారం అందినప్పటికీ ఆవైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక రాజకీయ ప్రాబల్యం బాగా పనిచేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత కొన్ని రోజులుగా మద్యం, నగదు పంపిణీ, ఓటుకు నోటు వ్యవహారాన్ని సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమవుతున్నా ఎన్నికల అధికారులు మాత్రం నిద్రావస్థలో ఉండడం గమనార్హం. అసెంబ్లీ సాదారణ ఎన్నికల్లో సామాన్యుడు తన అవసరాలకు సైతం నగదును వెంట తీసుకోనీయకుండా కట్టుదిట్టం చేసిన ఎన్నికల అధికారులకు మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల్లో యథేచ్ఛగా నగదు పంపిణీ జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన మేధావి వర్గానికి చెందిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ విలువైన ఓటును నోటుకు అమ్ముకోవడం పట్ల సామాన్య ప్రజల నుంచే కాకుండా మేధావివర్గం నుండి విమర్శలకు గురవుతున్నారు. సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల వ్యవహారం తీవ్ర విమర్శలకే దారితీసింది.

# ఏడుపాయలలో మద్యం నిల్వలు!

## బెల్టు తీసేందుకు సిద్ధమైన మాఫియా



- జాతరకు వచ్చే భక్తులే టార్గెట్
- రూ.కోట్ల దందాకు పక్కా ప్లాన్
- జాతర సాగే మూడు రోజులు మద్యం అమ్మకాలు బంద్
- ఇదే అదునుగా రంగంలోకి వైన్స్ షాప్ యజమానులు
- ఎన్నికల కోడ్ ఉన్నా జాన్ తా నై అంటున్న వైనం
- టెండ్ హౌస్ లు, కిరాణా షాపుల వద్ద గుంతలు తీసి డ్రమ్ముల్లో నిల్వ..!?
- తనిఖీలు నిర్వహించని ఆబ్కారీ శాఖ అధికారులు
- అధికారులు నిఘా పెడితే పట్టుబడే చాన్స్

**పాపన్నపేట, ఫిబ్రవరి 25(సిరిన్యూస్)**: ఏడుపాయల జాతరలో భారీ ఎత్తున మద్యం నిలువ చేసినట్లు సమాచారం. కిరాణా షాపులు, టెంట్ హౌస్ లు వద్ద ఎవరికీ అనుమానం రాకుండా గుంతలు తీసి గుంతలో పెద్ద డ్రమ్ములు ఏర్పాటు చేసి డ్రమ్ములలో భారీ ఎత్తున మద్యం నిలువలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. జాతరలో మూడు రోజుల పాటు మద్య నిషేధం ఉన్నప్పటికీ ఆబ్కారీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించలేదు. అబ్కారీ, పోలీస్ శాఖలకు అనుమానం రాకుండా టెంట్ హౌస్ లో, భక్తులు నివాసాలు ఉండే ప్రాంతాలను ఏర్పాటు చేసుకొని మద్యం నిలువలు విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా మద్యం విక్రయాలను చేపట్టేందుకు బెల్టు షాప్ నిర్వాహకులు సిద్ధం చేసుకున్నారు. వైన్స్ షాప్ యజమానుల సహకారంతోనే భారీ ఎత్తున మద్యం నిలువలు చేసి జాతరలో మద్యం విక్రయించడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. కిరాణ దుకణాలు, టెంట్ హౌస్ ల పైన అధికారులు నిఘా పెడితే మద్యం విక్రయించే బెల్ట్ షాప్ నిర్వాహకులు పట్టుబడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే సంబంధిత అధికారులు నిఘా పెడతారా లేక విందుల్లో పాల్గొంటారా వేచి చూడాల్సిందే.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలి

- ఎన్నికలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తయిన ఏర్పాట్లు
- ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( సిరి న్యూస్)** :ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మూడవ విడత మైక్రో అబ్సర్వర్, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ (యాదృచ్చిక పక్రియ ) కలెక్టర్ కార్యాలయములో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడారు. ఈ నెల 27న జరిగే శాసన మండలి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల పోలింగ్ కోసం సంగారెడ్డి జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. మైక్రో అబ్సర్వర్ లు,ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2690 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 40 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 28 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మొత్తం 68 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 4 రెవిన్యూ డివిజన్లు , 28 రెవెన్యూ మండలాల తో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవోపరమేష్‌తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారు.... పరమేశ్వరుని అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు.

# రెండు రోజులపాటు చల్మనాయగుట్ట జాతర ఉత్సవాలు

**మనోహరాబాద్, ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రెండు రోజులపాటు మండలంలోని చెట్ల గౌరవం గ్రామ శివారులో ఉన్న చల్మనాయగుట్ట వద్ద జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీహరి గౌడ్, నరేన్ రెడ్డి, బక్క రమేష్‌ను తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రోజు గుట్టలో కొలువైన శివాలయంలో మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు ఉపవాస వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. అలాగే రెండవ రోజైన గురువారం జాతరతో పాటు గ్రామంలోని మహిళలు ఇంటింటికి బోనాల ఊరేగింపు నిర్వహించి స్వామివారికి సమర్పిస్తారని వారు తెలిపారు. జాతర సందర్భంగా గురువారం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.








# ఉపాధ్యాయుల గొంతుకగా మామిడి సుధాకర్‌రెడ్డి!

## సేవే పరమావధిగా.. పోరాడే నేతగా ఎదిగిన వైనం..

- బాండ్ పేపర్ ద్వారా హామీల వెల్లడి
- టీచర్స్ ఎమ్మెల్సీగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి

Sudhakar Reddy

**విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే వృత్తిలో కొనసాగినా...పది మందికి సేవ చేయాలనే మనస్థత్వం ఆయనది...రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందే కంటే అడిగిందే తడవుగా సాయం అందించే ఆపద్భాధవుడిగా పేరు సంపాదించారు మామడి సుధాకర్‌రెడ్డి. ఆపన్నులకు అండగా...సామాజిక సేవా కార్యక్రమాలు ఉంటూ అందరికీ ఆదుకునే అన్నగా పేరుగాంచారు..ప్రస్తుతం మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు సాధించుకోవాల్సిన హక్కుల సాధనకు తన గళం విప్పడానికి శాసనమండలికి ఎంపిక చేయాలని ఆయన కోరుతున్నారు. సుధాకర్‌రెడ్డి ప్రస్తానంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.**

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్‌రెడ్డి మంచితనానికి నిలువెత్తుగా మారారు. నిరుపేద విద్యార్థులకు పై చదువుల కోసం తనవంతు ఆర్థిక సహాయం చేసిన ఘనుడు. ఇలా ఎన్నో రకాల సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకొని తనదైన ముద్ర వేసుకున్నారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు జ్ఞాన బోధ చేసిన తాను ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేందుకు శాసనమండలిలో గొంతుకగా మారడానికి తనకు అవకాశం కల్పించాలని స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. 2019 లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో సుధాకర్‌రెడ్డికి 4వేల ఓట్లు పొంది మూడవ స్థానం పొందారు. ఈసారి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్ళీ పోటీ చేస్తున్న సుధాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగారు. ఈసారి తనను ఆశీర్వదించి శాసనమండలికి పంపిస్తే తనదైన ముద్ర వేస్తానని హామీనిస్తున్నారు.


भारतीय गैर न्यायिक
बीस रुपये Rs.20
रु.20 TWENTY RUPEES
INDIA
INDIA NON JUDICIAL
TELANGANA


भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100
रु. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
TELANGANA

### సమస్యల గళం విప్పుతా...

తనను టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారుతానని సుధాకర్‌రెడ్డి హామీనిస్తున్నారు. అంతేగాకుండా అన్ని గురుకుల పాఠశాలలకు కామన్ సర్వీసు రూల్స్, అన్ని సొసైటీలలో అన్ని ప్రిన్సిపల్ పోస్టులకు వంద శాతం ప్రమోషన్లు, రెండవ శనివారం, ఆదివారం ప్రత్యేక సాదారణ సెలవులు ఇచ్చేలా కృషి చేస్తానని హామీనిస్తున్నారు. అలాగే ప్రత్యేక నైట్ స్టడీ టీచర్లను నియామకం చేపట్టి వారి ద్వారా బోధన, 2007 నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆరోగ్య కార్డులు, నైట్ స్టడీ నుండి మినహాయింపు, అన్ని సొసైటీలలో కామన్ డైరెక్టరేట్, హాలిడే డ్యూటీల కోసం ప్రత్యేక సీఎల్‌ఎస్, 010 పద్దు జీతాలు వచ్చేలా కృషి చేస్తానని హామీనిస్తున్నారు.

### మహిళలక ఎలక్ట్రిక్ వాహనం...

తనను గెలిపిస్తే మహిళా ఉపాధ్యాయులకు ఆరు నెలల లోపు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను ఉచితంగా అందిస్తానని సుధాకర్‌రెడ్డి మహిళలకు వరాలు కురిపిస్తున్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో మహిళలకు ప్రత్యేక టాయిలెట్లను నిర్మించేలా కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులందరికీ మంచి పీఆర్‌సీ వచ్చేలా చేస్తానని, పాఠశాలలకు పాత సమయ సారిణి ఉండే విధంగా పోరాడుతానని బాండ్ పేపర్ పైన తన హామీలను వెల్లడించారు.






# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

## టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి




**సదాశివపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** :జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేటలో మంగళవారం నాడు జీనియస్ పాఠశాల 2కే25 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయ ప్రకాశ్ రెడ్డి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్. బంగ్లా భారతి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శకుంతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన జీనియస్ పాఠశాల ప్రదర్శనలను వీక్షించి సంతోషాన్ని వ్యక్తపరిచి ప్రథమ, ద్వితీయ ప్రాజెక్టులను ఎంపిక చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో మంచి సైంటిస్టులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరవలసిందిగా సూచిం చారు. నేటి విద్యార్థులు రేపటి తరంలో పెద్దపెద్ద శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి,తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పించే మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. మరియు విజేతలకు బహు మతులు మరియు ప్రశంస పత్రాలను అంద జేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ ,కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు నీలకంఠం అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణీత రెడ్డి ,స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సీఎం సోదరుడు పూజలు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలోమహాశివరాత్రి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి మహా శివలింగేశ్వరుడు స్వామిని దర్శించుకున్నారు. అతనికి వేద పండితులు పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందించారు.





## విరాళాలతో సీతయ్య గుడి అభివృద్ధి

# శివరాత్రికి ముస్తాబైన ఆలయం



**రామాయంపేట ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం (సీతయ్య గుడి) శివరాత్రికి ముస్తాబయింది. పట్టణంలో అతి ప్రాచీనమైన గుడిలో సీతయ్య గుడి ఒకటి... అయితే గుడిలో కొన్ని సౌకర్యాలు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా దేవాలయ కమిటీ సభ్యుల సూచన మేరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి గుడిని అభివృద్ధి పరిచారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి భక్తులు ఈ గుడికి తండోపతండాలుగా వచ్చి భోలా శంకరుని కరుణాకటాక్షములు పొందుతారు. పట్టణములో సీతయ్య గుడి అంటే తెలియని వారు ఉండరు. రామాయంపేట పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సరాపు సౌభాగ్య శ్యాంసుందర్, కొత్త శ్రీనివాస్,కొత్త నాగరాజు, స్వర్గీయ గద్దె బాల కిష్టయ్యఉక్కమ్మ,పబ్బ శ్రీనివాస్,స్వర్గీయ బాజా నరసింహులులక్ష్మి,కటికె శివ లాల్ తదితర దాతలు ముందుకు వచ్చి దేవాలయంలో పెండింగ్లో ఉన్న పనులను తమ సొంత ఖర్చులతో పూర్తి చేయించారు.బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఉన్న శివాలయాలు ముస్తాబ్ అయ్యాయి.. రంగురంగుల విద్యుత్ దీపాలతో, కాంతులతో , వివిధ రకాల పూలతో దేవాలయాలను అలంకరించారు. బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు శివాలయానికి వచ్చి అభిషేకాలు చేయనున్నారు.





# జాతరకు ముస్తాబైన ఏడుపాయల!

- నేటినుంచి ఉత్సవాలు ప్రారంభం
- జాతర కోసం అదనంగా రూ.2 కోట్ల నిధులు
- వెల్లడించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు
- ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి దామోదర
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**పాపన్నపేట, ఫిబ్రవరి 25(సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో జానపదుల జాతరైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత ఆలయంలో మహాశివరాత్రి వర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల వందుగగా నిర్వహిస్తారు. ఏడుపాయల మహాశివ రాత్రి జాతర ఉత్సవాలు, తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఎడ్ల బండ్లు, గుమ్మటాల బండ్లు ఊరేగింపు జాతర వేడుకలలో భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. భక్తులు అమ్మవారికి వివిధ రకాలతో, బోనాలు తీస్తి వటాలు వేసి, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడి ప్రత్యేకత. భక్తులకు సాంప్రదాయబద్ధంగా కొత్త కుండకు సున్నం రాసి వనువు, కుంకుమ బోట్లు పెట్టి చుట్టుముట్టు వేవ కోమ్మలు కట్టి గండ దీపం వెలిగించి ప్రత్యేక బోనాలను భక్తులు తయారు చేస్తారు. కొత్త బట్టలు వేసుకొని చేతులకు వనువురుద్దుకొని, కాళ్లకు గజ్జలు కట్టుకొని జుట్టు విరభూనుకొని వివిధ హారాలు ధరించి చేతిలో తాడు చెర్లకోట వట్టుకొని నెత్తిమీద బోనంతో డప్పుచప్పుళ్లకు లయబద్ధంగా నాట్యం చేస్తూ ఆలయం వైవు సాగిపోయే దృశ్యలు, శివనత్తుల వూనకాలు జాతరలో * భక్తులను ఆకర్షిస్తాయి. నంతానం కలుగని దంవతులు అమ్మవారి ఆలయం ముందు గల నంతాన గుండంలో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని పునీతుల వుతారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏడుపాయల శ్రీవనదుర్గాభవాని మాత ఆలయంలో జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయంలో ఉదయం పంచామృతాభిషేకం, అలంకారం, సహస్రనామ కుంకుమార్చనలతో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయి.

## మహా శివరాత్రి జన జాతర...

ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా ఏడుపాయలలో నిర్వహించే జాతరకు భక్తులు రాష్ట్రం నుండే కాకుండా పోరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి లక్షల భక్తులు తరలివస్తారు. ఈ జాతరలో ధనిక, పేద భేదం లేకుండా భాషా భేదం లేకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పల్లె జనాలు, పట్టణాల నుండి వచ్చే జనాలు భక్తిభావంతో మంజీరానదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని సకుటుంబ సమేతంగా ఏడుపాయల ప్రాంగణంలో భక్తులు చీరలతో, డేరాలతో గుడారాలను ఏర్పాటు చేసుకొని పిల్లపావలలో ఉల్లాసంగా గడుపుతారు. ఈ జాతరలో గుడారాలు ఓ ప్రత్యేక ఆకర్షనగా నిలుస్తాయి. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎన్నికల కమిషనర్ అనుమతి తీసుకొని బుధవారం ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, అమ్మవారికి సమర్పించి జాతరను ఉత్సవాలను ప్రారంభిస్తారు.

## ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్

ఏడుపాయల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారని, ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని హెచ్చరిస్తూ మంగళవారం నాడు ఏడుపాయల్లో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం 883 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రకృతి అందాలకు నిలయం...

ఏడుపాయల పుణ్యక్షేత్రం సహజమైన ప్రకృతి అందాలకు నిలువుటద్దం. పర్యాటక కేంద్రం కూడా కావడంతో ఈ ప్రాంతం ప్రతి ఒక్కరిని ఆకర్షించే ప్రదేశంగా పేరు పొందింది. ఏడుపాయల అందాలను చూసి తీరాల్సిందే. వాతావరణంతో ఏడుపాయలకు వచ్చే భక్తులకు మరిచిపోలేని అనుభూతిని మిగులుస్తుంది. మైమరిపించే ఆహ్లాదకరమైన అందమైన దృశ్యాలు భక్తులను ఆకట్టుకుంటాయి.





## అదనంగా రూ.2 కోట్ల నిధులు మంజూరు

ఏడుపాయల జాతర ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదనంగా రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏడుపాయలకు అదనంగా నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పాంబండ మల్లికార్జున జాతర మహోత్సవాలు

**పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



**శివంపేట్ ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న శ్రీ మల్లికార్జున జాతర మహోత్సవంలో భాగంగా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట్ మండలం పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట రామిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శివంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాంబండ గ్రామస్తులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్-ఫు టోర్నీలో రామాయంపేట విద్యార్థుల ప్రతిభ




**రామాయంపేట ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** రెండవ ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు ఎస్బిఆర్ కప్ 2025 టోర్నీలో రామాయంపేట షాలిన్ కుంగ్-ఫు విద్యార్థులు ప్రతిభ చాటారు. సోమవారం సంగారెడ్డి వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాడర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో పలు విభాగాల్లో పథకాలు సాధించారు. కే. శివకృష్ణ గౌడ్ బ్లాక్ బెల్ట్ ఫైట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించగా, చిలుక సురేష్ ఉత్తమ పోరాటాన్ని ప్రదర్శించి బెస్ట్ ఫైటర్ అవార్డును అందుకున్నారు.అలాగే, అల్ కలర్ బెల్ట్ ఫైట్ విభాగంలో మాసుల అధ్యశ్రీ గోల్డ్ మెడల్, మాసుల సుహర్షిణి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.ఇప్పటి వరకు తమ శిక్షణతో విద్యార్థులను ప్రోత్సహించిన మాస్టర్ లు పి. సందీప్, ఎ. ప్రశాంత్, విజయ్ స్వామిలకు బెస్ట్ ఇన్‌స్ట్రక్టర్ అవార్డులు లభించాయి. విజేతలకు శిక్షకులు సీనియర్ మాస్టర్ ఏం శ్రీనివాస్, సీనియర్ మాస్టర్ ఎస్కే హైమద్ అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## వెయ్యి కోళ్లు మృత్యువాత



**హత్నూర,ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** అంతు చిక్కని వైరస్‌తో వేలాది కోళ్లు మృతి చెందిన ఘటన తాజాగా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫామ్ లో మంగళవారం చోటుచేసుకుంది. పౌల్ట్రీ ఫామ్ లో ఉన్న కోళ్లు సుమారుగా 1000 మృతి చెందినట్లు సమాచారం.మృతి చెందిన కోళ్లను ట్రాక్టర్ పై తీసుకువెళ్లి జెసిబితో ఏర్పాటు చేసి గుంతలు కోళ్లను పూడ్చి పెడుతున్నారు. అంతుచిక్కని లక్షణాలతో మృత్యువాత పడుతుండటం పౌల్ట్రీ వర్గాలను కలవరపరుస్తోంది. కొన్ని పౌల్ట్రీల్లో అసాధారణ రీతిలో కోళ్ల మరణాలు సంభవిస్తున్నాయి.వైరస్ సోకి కోళ్లు మృతి చెందడంతో పౌల్ట్రీ నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులు వైరస్ నివారించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం



- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నది కాంగ్రెస్‌తోనే సాధ్యం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలి
- ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్

**రామాయంపేట ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** ఈనెల 27న నిర్వహించే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామయంపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో సన్నాహక సమావేశాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథ్ హాజరయ్యారు, కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్తోనే సాధ్య అవుతుందని వారు అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో 56వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ వేయడం జరిగిందని వారు తెలిపారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు.

అభివృద్ధి జరగాలన్న నిరుద్యోగు లకు ఉద్యోగాలు కల్పించాలన్న అది కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపా రు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మెదక్ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు సుప్రభాత రావు, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి,గజవాడ నాగరాజు, మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి, యుగంధర్. కంభంపాటి విప్లవ కుమార్. చిలక గంగాధర్,అనిల్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్,దేమే యాదగిరి,అల్లాడి వెంకటేష్, మామిడి సిద్ధ రాములు. ఎనిశెట్టి సంతోష్, అశోక్. పుట్టి సందీప్, చింతల సుందర్ సింగ్. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

- సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్



**సిద్ధిపేట, ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ గారి ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా.వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం గ్రామ పట్టభద్రులను కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి, పట్టభద్రులంతా వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అజ్జు యాదవ్ కోరారు.ఈ సందర్భంగా అజ్జు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల ఉద్యోగాలు ఇచ్చాం,జాబ్ క్యాలెండర్ ప్రకారం మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ సైనికులంతా కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించడం జరిగిందని అన్నారు.పట్టభద్రులు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మద్దతు ప్రకటించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్ధిపేట జిల్లా కార్య దర్శి చిక్కుడు అనిల్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాని వెంకటేశం, చిన్నకో దూరు మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతల రాజు యాదవ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బైరోజు రమేష్,చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,దుగ్యాని శేఖర్ యాదవ్, తిమ్మాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇరిగేషన్ డిఈ అంత్యక్రియలు



**నారాయణఖేడ్: ఫిబ్రవరి 25 (సిరి న్యూస్) :** కాశీ యాత్ర రోడ్డు ప్రమాదంలో మరణించిన వెంకట్ రెడ్డి దంపతుల అంత్యక్రియ ముగిశాయి. అంత్యక్రియల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ కెఎమ్మెల్యే మాణిక్ రావు,మాజీ ఎంపీ బిబి పాటిల్డ్, సీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డిలు వెంకట్రాంరెడ్డి దంపతుల మృత దేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్రాంరెడ్డి తండ్రికి దైర్యం చెప్పి ఓదార్చారు.

### పాఠశాలలు, కళాశాలలకు
# రెండురోజులు సెలవు




**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( సిరి న్యూస్):** ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు 26వ తేదీన పోలింగ్ ఏర్పాట్ల కోసం సెలవు ప్రకటించగా, 27న ఎన్నికల నిర్వహణ కోసం సెలవు ప్రకటించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# జాతరకు పటిష్ట బందోబస్తు : డీఎస్పీ



**ఝరాసంగం, ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని భక్తులకు రక్షణగా 75 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జహీరాబాద్ డీఎస్పి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేతకీ ఆలయంలో ఆలయ అధికారులు,పోలీస్ సిబ్బందితో భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 2 సీఐలు,9మంది ఎస్ఐలు,7 మంది ఏఎస్ఐలు,57 మంది హెడ్ కానిస్టేబుల్స్,కానిస్టేబుల్స్‌తో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పడం జరిగింది.కార్యక్రమంలో సీఐలు హన్మంతు, శివలింగం,ఎస్ఐ నగేష్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,ఆలయ ఈఓ శివరుద్రప్ప,మాజీ ఎంపీపీ అధ్యక్షులు హన్మంత్‌రావుపాటీల్,సుజన్‌పాటీల్ తదితరులు పాల్గొన్నారు.

# శివుని వినూత్న చిత్రాలు గీసిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్


**నారాయణఖేడ్ ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** లయకారకుడైన పరమేశ్వరుడు ఉద్భవించే పవిత్రరాత్రి మహా శివ రాత్రి కైలాస వాసుడు ,ప్రళయ తాండవ రుద్రుడు, భక్తుల కష్టాలను తొలగించే కల్ప వృక్షం, ఆ మహాదేవుని కృపతో మహా శివరాత్రి సందర్భంగా ఆ శివుని చిత్రాలను వినూత్నంగా అరచేతిలో ఆదిశివుడు చేతి వేలు గోర్లపై శివయ్య రూపాలు ఆకులపై ప్రళయ రుద్రుని చిత్రాలు..లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ గీశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**శివంపేట్, ఫిబ్రవరి 25(సిరి న్యూస్ ):** మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సూచన మేరకు మండల కేంద్రమైన శివంపేటలో ఓటర్లను కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వివరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 13 నెలల్లోని 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తుచేస్తూ మరిన్ని ఉద్యోగాల కల్పన కొరకు అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీ శంకర్, కములయ్య గారి వెంకటేష్,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, దేవుని బోయిన కృష్ణ, మెతుకు మల్లేష్,కమ్మరి ఆచారి, వర్రీ మల్లేష్ యాదవ్, షేక్ అలీ, బిస్కుందు నాగేష్, వజ్జె నాగేష్, ఇసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లస్కరి ఆంజనేయులు, బిస్కుందు సంతోష్‌కుమార్, మహమ్మద్ షబ్బీర్ పాషా, మహేష్ యాదవ్, మ్యాస నిఖిల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- తహసిల్దార్ రజనీకుమారి



**రామాయంపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి తెలిపారు.ఈ మేరకు రామాయంపేట తహసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రులు ఉపాధ్యాయులకు కలిపి రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.పట్టభద్రులు 950 మంది,ఉపాధ్యాయులు 81 మంది ఓటర్లు నమోదై ఉన్నారని ఆమె తెలిపారు.పోలింగ్ సమయం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.

# ఏడుపాయల జాతరపై పాట సిడి ఆవిష్కరణ

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 25 (సిరిన్యూస్):** మెదక్ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షులు, కవి, రచయిత హోర్కార్ మహిపాల్ ఏడుపాయల జాతర పై రచించిన పాట సిడిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వన దుర్గామాత జాతరపై పాటను మెదక్ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాసి విడుదల చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం రచయిత హోర్కార్ మహిపాల్ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దీవెనలతో మొదటి పాటను రాయడం ఎంతో గర్వంగా ఉందన్నారు.మెదక్ అభివృద్ధి పై త్వరలో మరో పాటను రాయనున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. మెదక్ ప్రాంతానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మెదక్ చరిత్రను తెలుపేందుకు మరెన్నో కవితలు, రచనలు రాయనున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్,మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్, నాయకులు నల్లాల విజయ్, పూల మల్లేష్, కానుగు రాము,రాజు ఉన్నారు.

# మృతుడి కుటుంబాలకు బాల్యమిత్రుల ఆర్థిక సాయం

**శివంపేట్, ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** శివంపేట మండలం పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన కొత్తల శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన చిన్ననాటి పదవ తరగతి పూర్వ స్నేహితులు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మంగళవారం శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నవీన్,గేనబోయిన రాజు,కొత్తల మల్లేష్, లాలోళ్ళ నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**సదాశివపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని గురు నగర్ కాలనీలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం వెలుగులోకి వచ్చింది. మృతుడు శివన్న గారి ఈశ్వరప్ప( 60) ఇంట్లోనే ముడు రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# మంచినీటి కొరత రాకుండా చూసుకోవాలి



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 25 (సిరి న్యూస్) :**నారాయణఖేడ్ శివారులోని డబుల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న కన్వెన్షన్ హాల్ లో మంగళవారం నాడు డిపిఓ, సాయిబాబా, డిఎల్పిఓ సంజీవరావు, అడిషనల్ డిఆర్డిఓ అధికారులు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో మంచినీటి కొరత రాకుండా పాత బోర్లు ఏవైనా ఉంటే రిపేర్ చేయించి నీటి కొరత లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు పని కొనసాగించాలని ఉదయం పూటనే పనులు నిర్వహించి వడదెబ్బ తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఈజీఎస్ సిబ్బంది. ఎంపీడీవోలు, ఎంపీఓలు ఏపీవోలు పాల్గొన్నారు.

# స్నేహానికి నిజమైన అర్థం చూపిన పూర్వ విద్యార్థులు



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధి కంగ్టి, మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ 2004-2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహానికి నిజమైన అర్థాన్ని చెప్పారు.ఇరవై సంవత్సరాల తర్వాత ఒకసారి కలవాలని ఆత్మీయ సమ్మేళనం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకొనే తరుణంలో తమ బ్యాచ్‌కు చెందిన బోర్గి గ్రామానికి చెందిన పీరాజీ ఇటీవల అకాల మరణం చెందిన సంగతి తెలిసింది. దీంతో, పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని మరింత అర్థవంతంగా మార్చాలని నిర్ణయించుకుని, మంగళవారం పీరాజీ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లారు. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకుని ఆర్థికంగా కష్టాల్లో ఉన్నట్లు పీరాజ్ కుటుంబానికి సహాయంగా నిత్యావసర సరుకులు అందజేసి వారి కుటుంబానికి భవిష్యత్తులో కూడా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సెల్‌టవర్ నిర్మాణ పనులు వెంటనే ఆపాలి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డు ద్వారక నగర్ లో సేల్ టవర్ నిర్మాణ పనులు వెంటనే ఆపాలని ద్వారాక నగర్ ప్రజలు డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ ను మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ద్వారాక నగర్ ప్రజలు కలిశారు. ఇళ్ల మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం ద్వారా పరిసరాల ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురువతారని వెంటనే పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమస్యను మున్సిపల్ కమిషనర్ వివరించే సమయంలో మహిళపై దురుసుగా మాట్లాడరాని మహిళలతో మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి






**సంగారెడ్డి, ఫిబ్రవరి 24 ( సిరి న్యూస్ ):** పట్టభద్రుల ఎమ్ ఎల్ సి ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో సదాశివపేట పట్టణంలో ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్లు కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సీరియల్ నం.( 2 )కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్,సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు సిద్దన్న,పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం, పట్నం సుభాష్,గుండు రవి,శరత్ తదితరులు పాల్గొన్నారు. మరో వైపు సంగారెడ్డిలో కూన సంతోష్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్ ఉన్న ఇళ్లలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ ని గెలిపించాల్సింది గా కూన సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రచారం చేశారు.



# విద్యార్థులు ప్రణాళికతో చదివితే పరీక్షల్లో విజయం

- సినిమా, క్రికెట్, కంప్యూటర్, సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి
- టైంటేబుల్ ప్రకారం చదవాలి
- క్రమం తప్పకుండా అభ్యాసనం చేయాలి
- క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్ అవసరం





**గుమ్మడిదల, ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** గుమ్మడిదల పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు అటు వారి తల్లిదండ్రులలో రోజురోజుకు ఆందోళన తీవ్రమౌతుంది అయితే కొన్ని సూచనలు పాటిస్తూ చదివితే పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించి మంచి మార్కులతో పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు ప్రధానంగా 5 అంశాలకు లకు దూరంగా ఉంటే పరీక్షలలో విజయం సాధించవచ్చు అని వ్యక్తిత్వవికాస నిపుణులు పేర్కొంటున్నారు పరీక్షల సమయంలో క్రికెట్ ఫీవర్ మంచిది కాదు.. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు క్రికెట్ ఫీవర్ నుంచి దూరమైతేనే పరీక్షల పైన శ్రద్ధ చూపగలరు. తల్లిదండ్రులు పిల్లలను కూర్చోబెట్టుకొని కాసేపైన పరీక్షల గురించి కౌన్సిలింగ్ చేస్తే తప్ప వారి ప్రవర్తనలో మార్పును ఆశించలేం పదవ తరగతి ఉత్తీర్ణత అయితే భవిష్యత్తులో ముందడుగు వేస్తారనే విషయాన్ని ప్రత్యక్షంగా చెప్పుతూ క్రికెట్ చూస్తూ కోల్పోయే సమయాన్ని పిల్లలకు వివరించాలి. పరీక్షల సమయంలోనే మినీ ప్రపంచ కప్ ఛాంపియన్షిప్ ట్రోఫీ దూరంగా ఉండాలి.. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు వారి మిత్రులతో కలిసి సినిమాలు చూడకపోవడం చాలా మంచిది. సినిమాల గురించి విషయాలను తరగతి గదిలో తరగతి బయట చర్చించకపోవడం మంచిది. అదే విషయంగా పుస్తకాలపై పట్టు సాధించాలంటే ఈ మూడు చిట్కాలు తప్పక పాటించాలి. సెల్ ఫోన్కు దూరంగా ఉంటేనే ఆశించిన ఫలితాలు.. ప్రస్తుత కాలంలో విద్యార్థులు అరచేతులు ప్రపంచమంతా కనిపిస్తుందని భ్రమతో ఎల్లప్పుడూ సెల్ ఫోన్లు చేతిలో పట్టుకొని పుస్తకాలకు దూరంగా ఉంటున్నారు. ఇది పరీక్షలపై ప్రభావం చూపడమే కాకుండా వ్యక్తిగతంగాను విద్యార్థులు విలువైన సమయా న్ని నష్టపోతున్నారు చదువులకు సంబంధించిన అంశాలను మైండ్ మ్యాపింగ్ ద్వారా కొత్త కొత్త ట్రిక్స్ తో చదవడానికి సెల్ ఫోన్ లకు దూరంగా ఉండడం అత్యవసరం సెల్ఫోన్లో గేమ్స్ పాటలు సినిమాలు దూరంగా ఉంటేనే రానున్న పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత అనేది సాధ్యమవుతుందని గుర్తుంచుకోవాలి. దీనికి తల్లిదండ్రులు పిల్లలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా చదివే విద్యార్థులు తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా వ్యవసాయ పనుల్లో అధిక సంఖ్యలో నిమగ్నమవుతుంటారు వారి పిల్లలు మాత్రం కేబుల్ టీవీ ప్రసారాల్లో మునిగిపోతారు దీంతో పుస్తకాలకు దూరంగా ఉంటున్నారు. పరీక్షలు దగ్గర పడే కొద్దీ తల్లిదండ్రులకు టెన్షన్ పెరుగుతుంది.

కేబుల్ టీవీ కనెక్షన్ తీసివేయ కుండా నిర్ణీత సమయంలో మాత్రమే టీవీ చూడాలని తల్లిదండ్రులు పిల్లలకు సూచన ఇవ్వాలి. దీంతో కొంతమేరకు కావాల్సిన ప్రిపరే షన్ జరుగుతుంది తల్లిదండ్రులు స్నేహపూరిత వాతావరణంలో 10వ తరగతి పరీక్షల సంసిద్ధతను గురించి వివరించాలి కంప్యూటర్ చాటింగ్ వద్దు.. ప్రస్తుత తరుణంలో కంప్యూటర్ తో అందరికీ అనుసంధానం ఎక్కువైంది. విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండానే కంప్యూటర్లో ఇంటర్నెట్లో తల దూర్చి కాలం గడిపేస్తూ పుస్తకాలకు దూరంగా ఉంటున్నారు పనికిరాని అంశాలను చూస్తూ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు క్రమశిక్షణతో కూడిన చదువు పట్టుదల అంకిత భావం ఉంటేనే ఆశించిన ఫలితాలను సాధించడానికి అవకాశం ఉంది.

# సంగారెడ్డిలో సంగీత విభావరి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25(సిరి న్యూస్):** మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శివరాత్రి నాడు రాత్రి 9 గంటల నుండి రాత్రి అంతా ఉంటుందని తెలిపారు. ఈ సంగీత విభావరి కార్యక్రమంలో పాల్గొనడానికి గాయకులు ఎస్ పి శైలజ, మనో, వందేమాతరం శ్రీనివాస్, కల్పన, సరేగమపా విజేత అభిగ్య, శివ కుమార్ యాదమ్మ రాజు జబర్దస్త్ టీం పాల్గొంటారు ఈ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, ఆయతో పాటు కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత కిషన్,కూన సంతోష్,కిరణ్ గౌడ్, మహేష్ సుధాకర్, శ్రీహరి ఉన్నారు.



## జపాన్ సకురకు ఎంపికైన విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**సంగారెడ్డి, ఫిబ్రవరి 24 ( సిరి న్యూస్ )** కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో మంగళవారం జరిగిన సమావేశంలో మన దేశం తరఫున తెలంగాణా నుండి నలుగురు ఎంపిక కాగా సంగారెడ్డి ఎంపిక కాబడిన జడ్పీహెచ్ఎస్ కంసాన్పల్లి , ఆందోల్ మండలం ఆశం ప్రవంతి ని , గైడ్ టీచర్ సి.సిద్దేశ్వర్ కలెక్టర్ క్రాంతి వల్లూరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించినారు. ప్రవంతి చేస్తున్న డెస్క్ లిఫ్టర్ ప్రాజెక్టు విషయాలను అడిగి తెలుసుకున్నారు . జపాన్ వెళ్లి మన జిల్లాకు మంచి పేరు తీసు కురావాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ డి మాధురి,శిక్షణ కలెక్టర్ , మనోజ్ కుమార, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు , డీసీ ఈబీ సెక్రెటరీ లింబాజీ, మరియు జిల్లా సైన్స్ అధికారి, పి.సిద్ధారెడ్డి పాల్గొన్నారు.



## కొబ్బరి బోండాల ధరలు పైపైకి..

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** ఎండ తీవ్రతలు పెరగ దంతో ఉదయం 9 గంటలకే కొబ్బరి బోండాల దగ్గర హడావిడి కనిపించింది. కొబ్బరి బోండాలు ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతున్నా సామాన్యుడికి అందుబాటులో లేవు. ఒక కొబ్బరి బోండా 80,రూ,ఒక లీటర్ కొబ్బరి నీళ్లు 100కు పైగానే అమ్ముతున్నారు. కొబ్బరి బోండాలు కూడా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో దొరకడం లేదని తమిళనాడు నుండి చేసుకుంటున్నా మని,కొండన్న, కొబ్బరి బోండాల యజమాని తెలిపారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్ధ్య పనులు

- నిధులు లేవని చేతులెత్తేసిన పంచాయితీ అధికారులు
- కనీసం దోమల మందు కొట్టడానికి కూడా బడ్జెట్ లేదని ఆవేదన
- బోరు మోటర్లు కాలిపోతున్న వాటిని రిపేర్ చేయించడానికి కూడా డబ్బులు లేవని ఆందోళన

**వెల్దుర్తి, ఫిబ్రవరి 25, సిరి న్యూస్:** వెల్దుర్తి ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిధులు లేక గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ కార్యద ర్శులు ఆందోళనకు గురవుతున్నారు.సుమారు 12 నెలలుగా గ్రామపంచాయతీలలో నిధులు లేక జేబులో నుంచి డబ్బులు ఖర్చు పెడుతూ అష్ట కష్టాల నడుమ గ్రామపంచాయతీలో పారిశుద్ధ పనులు చేయిస్తున్నారు. ఉమ్మడి మండలంలో రెండు మూడు మేజర్ పంచాయతీ తప్ప మిగతా వన్నీ చిన్న గ్రామపంచాయతీలే, మేజర్ గ్రామపం చాయతీలకు కొద్దిపాటి నిధులు ఉన్న, చిన్నచిన్న గ్రామపంచాయతీలో నిధులు లేక పారిశుద్ధ్యము మరియు అభివృద్ధి కుంటుపడిన పరిస్థితి ఏర్పడింది. సర్పంచ్ ఎన్నికలు త్వరగా వస్తే తమ కష్టాలు తీరుతాయని పెట్టిన డబ్బులు తిరిగి తీసు కోవడంతో పాటు భవిష్యత్తులో ఖర్చు పెట్టే అవసరం ఉండదని గ్రామాల్లో ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆశగా ఎదురుచూస్తు న్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే, ఇప్పట్లో ఏ ఎన్నికలు జరిగే అవకాశం లేదని చర్చ ఉమ్మడి వెల్దుర్తి మండలం లో గ్రామ పంచాయతీ కార్యదర్శులలో భయంతో తలలు పట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటివరకు శక్తి మేరకు




నెట్టుకొస్తున్నామని, ఇక ముందుకు ఖర్చు పెట్టడా నికి చాలా ఇబ్బందికరంగా ఉందని ప్రత్యేక నిధులు విడుదల చేస్తే తప్ప గ్రామపంచాయతీలో పారిశుధ్యం అభివృద్ధి పనులు చేపట్టలేమని ఉమ్మడి వెల్దుర్తి మండల ఎంపీడీవో లకు వినతి పత్రం కూడా ఇచ్చినట్లు సమాచారం. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని, అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధుల సమస్య లేకుండా చేయాలని మండల పంచాయతీ సెక్రటరీలు కోరడం జరిగింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం

- కాంగ్రెస్‌తోనే నిరుద్యోగులకు న్యాయం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే ఎమ్మెల్సీని గెలిపిస్తాయి
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దొమ్మాటి సాంబయ్య



**చేగుంట ఫిబ్రవరి 26 సిరి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విధానం, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి,ఆరు గ్యారంటీలే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి (ఆల్ ఫోర్స్)ని భారీ మెజారిటీతో గెలిపిస్తాయి అని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. ఈ సందర్భంగా చేగుంట మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్, ఉపాధ్యా యులను కలిశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన విధానం ఒక్కొక్కటిగా అమలవుతున్న ఆరుగ్యారంటీలు ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యో గుల పట్ల కనబర్చిన ప్రభుత్వ చిత్తశుద్ధే నిజామా బాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వూట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలి పిస్తాయి అని,అందుకు ప్రతి కార్యకర్త పట్టభద్రుల ఇంటి తలుపు తట్టి ప్రభుత్వం భావి తరాల కోసం చేస్తున్న కృషినివారికి వివరించి పోలింగ్ కేంద్రనికి సమయానికి చేరుకొని కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావ్ చెప్పే మాటలు నమ్మవద్దని వాళ్ళ అవినీతి కేసులు మాపి చేసుకో వడానికే బిఆర్ఎస్ అభ్యర్థి నీ పోటీలో ఉంచకుండా కేంద్రం లో వున్నా బీజేపీ కి సపోర్ట్ చేస్తున్నారని వారు మండిపడ్డారు.ఈ కార్యక్ర మంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఎఎంసి చైర్మన్ రజక ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఒద్దీన్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ మండల యువజన అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయినీ శ్రీకాంత్,యువ నాయకులు సంధ్రుగు శ్రీకాంత్,మాజీ సర్పంచ్ జగన్ గౌడ్,మాజీ సర్పంచ్ భాగ్యరాజ్,సేవాదళ్ నాయకులు పుర్ర ఆగం,చింతాకుల లింగం, కావేటి భిక్షపతి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- నాణ్యమైన సరుకులతోనే ఆహారం తయారు చేయాలి
- పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పర్యవేక్షించాలి
- కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** ప్రభుత్వ హాస్టల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులకు ఆదేశించారు. హాస్టల్లో నాణ్యమైన సరుకులతోనే ఆహారం వండి వడ్డించాలని ఆయన సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పాలమాకుల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.93 మంది విద్యార్థులు ఉన్నటువంటి ఈ హాస్టల్ డార్మెటరీలలో విద్యార్థులు పడుకునేందుకు ఉపయోగిస్తున్న బెడ్లను పరిశీలించారు. డైనింగ్ హాల్ మరియు వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించి పప్పులు, బియ్యం ఇతర వంట సరుకులను క్షుణ్ణంగా పరిశీలించారు.అన్ని నాణ్యతగా ఉన్నాయా? ఎప్పుడైనా కాంట్రాక్టర్ తక్కువ క్వాలిటీ పంపిస్తే వెంటనే వాపస్ చేసి వివరా లను అధికారులకు అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి గణేష్ ని ఆదేశించారు. అలాగే పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పర్యవేక్షి ంచాలి అన్నారు. హాస్టల్ భవనం పైకప్పు అక్కడ క్కడ పెచ్చులూడడం గమనించి వర్షాకాలంలో వాటర్ లీకేజ్ కాకుండా మరమ్మతులు చేసేందుకు సంబంధిత ఇంజనీర్ తో నిర్మాణ వ్యయం అంచనా వేసి పంపాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హామీద్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఆర్ఐ లింగం తదితరులు ఉన్నారు.





# టెంపో ట్రావెలర్ బోల్తా

- కుంభమేళాకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎన్‌హెచ్ 161పై ఘటన

**నారాయణఖేడ్: ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** : నిజాంపేట మండల కేంద్రం పరిధిలో నేషనల్ హైవే 161 పై టెంపో ట్రావెలర్ బోల్తా కొట్టింది. కర్ణాటక రాజధాని బెంగుళూరు కు చెందిన 13 మంది తో కుంభమేళా యాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి స్లిప్ రోడ్ డివైడర్ ఢీకొట్టిన టెంపో 50 మీటర్ల వరకు వెళ్లి స్లీప్ రోడ్ పైన పల్టీ కొట్టింది. ఇందులో 9 మంది స్త్రీలు 4 పురుషులు ఉన్నారు. నిజాంపేట్ పరిధిలోని ఎన్ హెచ్ ఎ ఐ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రమాదం జరిగింది. దీంతో నేషనల్ హైవే సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. స్వల్ప గాయాలైన ఇద్దరిని పెద్ద శంకరంపేట ఆసుపత్రికి తరలించి క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన వాహనాన్ని పక్కకు తొలగించి రహదారిని క్లియర్ చేశారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఎవరికీ ప్రాణ హాని జరగకపోవడంతో జాతీయ రహదారి భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న నారాయణఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.



# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం ఖాయం

- ఏఐసీసీ కార్యదర్శి పిసి విష్ణు నాథ్

**కౌడిపల్లి ఫిబ్రవరి 26 (సిరి న్యూస్ )**: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఏఐసీసీ కార్యదర్శి పివి విష్ణునాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్ణునాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస రావు పాల్గొన్నారు

# మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు : ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( సిరి న్యూస్)**: సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారు. ... పరమేశ్వరుని అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు.

# గ్రామాలలో శాస్త్రవేత్తల పర్యటన



**కొల్చారం ఫిబ్రవరి 26 సిరి న్యూస్**: కొల్చారం మండల పరిధిలోని అంసాన్ పల్లి ,వెంకటాపూర్ గ్రామంలో ఏరువాక కేంద్రం-సంగుపేట్, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంట పొలాలను మంగళవారం నాడు పరిశీలించడం జరిగింది. ప్రధానంగా ఈ యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మరియు సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త ( కోఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ వరి పొలంలో అక్కడక్కడ సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించడం జరిగింది. ఈ లక్షణాలు గమనించనట్లయితే పొలములో అడుగు పెట్టినపుడు బుడగల రూపంలో నీరు మారి, మొక్కను వేర్లతో బయటకి తీసినప్పుడు కుళ్ళిన కోడి గుడ్ల వాసన వచ్చును, ఈ లక్షణాలకు ముఖ్య కారణం కాంప్లెక్సు ఎరువులు ఎక్కువగా వాడటం అలాగే వేర్లకు సరిగ్గా నీరు అందక పోవడం .నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలి అలాగే జింకు సల్ఫేట్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని ముఖ్యంగా నాటు వేసే 15 రోజుల ముందు రైతులు సింగిల్ సూపర్ ఫాస్పేట్ అనే ఎరువును పొలమంతా చల్లి కలియదున్నుకోవడం వల్ల లోప లక్షణాలు రాకుండా ఉండటానికి ఆస్కారం వుంటుంది అని తెలిపారు. పొలములో అక్కడక్కడ అగ్గి తెగుళ్ళ లక్షణాలు గమనించడం జరిగింది నివారణకు ట్రిసైక్లోజోల్ 0.6 గ్రా.లేదా ప్రికాప్సిస్ట్రోబిన్ + టైసైక్లోజోల్ (గెలీలియో సెన్స) 2 మీ. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు . ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, ఏఆర్ఎస్ తోర్నాల శాస్త్రవేత్త డా.శ్రీజయ (మృత్తికా శాస్త్రం), ఇంచార్జీ జిల్లా వ్యవసాయ అధి కారి వినయ్ కుమార్, కౌడిపల్లి ఏ.డి.ఏ పుణ్య వతి, కూల్చరం మండల వ్యవసాయ అధికారిని శ్వేతా కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి , శ్రీకాంత్, ఆయా గ్రామ రైతులు నున్సవత్ బాబు , సర్వన్, వినోద్, పెద్దోళ్ల లక్ష్మణ్ , పరేష్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుల్లో రాణింపు

- కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్‌డే




**కౌడిపల్లి ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** : క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థుల వార్షికోత్సవ వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన కొనసాగింది. మొదట సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులు చదువు పైన గౌరవం, క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుల్లో రాణించగలరని అన్నారు. అంతే కాకుండా ఇంటర్ విద్య ఎంతో ముఖ్యమైనదని ఈ విద్యనేపై చదువులకు ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జరగబోయే వార్షిక పరీక్షలలో పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉంచుతున్నట్లు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు . కావున విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలు జాగ్రత్తగా రాయవలసిందిగా సూచించారు. గత సంవత్సరం మార్చ్ 2024 లో జరిగిన వార్షిక పరీక్షలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ గిరిధర్ రావు , మణికాంత్, సురేందర్రెడ్డి భాస్కర్ , చంద్రయ్య , శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య ,లక్ష్మారెడ్డి, షబ్బీర్ , జానకి , లత , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ మనుగడకు మనుషులను వేరు చేయొద్దు

- 20 వ వార్డు మాజీ కౌన్సిలర్ రియాజుద్దీన్

**సిద్దిపేట, ఫిబ్రవరి 25 సిరి న్యూస్**: కుల మతాలకు అతీతంగా కలిసి ఉండే సిద్దిపేట లో కొంతమంది తమ రాజకీయ మనుగడకు మనుషులమధ్య విద్వేషాలకు ప్రయత్నం చేస్తున్నారని సిద్దిపేట 20 వ వార్డు మాజీ కౌన్సిలర్ రియాజుద్దీన్ మండిపడ్డారు. మంగళవారం అయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లాగా కలిసుండే సిద్దిపేటలో ప్రశాంత వాతవరణాన్ని విధ్వంసం చేసే విధంగా చర్యలకు పాల్పడటం తగదని, అలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.హలాల్ అంటే ఊంచడం అని అది కూడా కోర్టు చెప్పిందని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ ను కొంతమంది వైరల్ చేస్తున్నారు...పిల్లలు పుట్టకుండా రాసాయానాలు కలపడం, కాన్సర్ వచ్చేలా ఎదో చేస్తున్నారని ఇలాంటి అర్థం, పర్థం లేని ఊహజనిత వార్తలను పోస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు. ముఖ్యంగా నిరుపేద ముస్లిం సోదరులు కుటుంబ పోషణ నిమిత్తం ఎన్నో సంవత్సరాలుగా పండ్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని . ఇలాంటి నిరుపేదల కడుపు కొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు.జీవనోపాధి కొరకు ఏదైన వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ ఉంటుందని, పేద ప్రజల జోలికి వచ్చి వ్యాపారం దెబ్బ తీస్తే ఆ ప్రభావం కుటుంబంపై పడుతుందన్నారు. మతకల్లోలం సృష్టించే విధంగా దుశ్చర్యలకి పాలపడవద్దని, ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. పునరావృతం అయితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. సమావేశం లో గ్యాదరి మధు, మజ్దహార్ మాలిక్,ఖాజా పాల్గొన్నారు.



# రాబోయేది నానో తరం

- నానో యూరియా, డిఏపితో ఎంతో మేలు
- జిల్లా వ్యవసాయ అధికారి రాధిక




**సిద్ధిపేట, ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** సాంప్రదాయ యూరియా, డీ ఏ పీ స్థానంలో ఇఫ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నానో యూరియా, డీ ఏ పీ వినియోగం ద్వారా తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక పేర్కొన్నారు. నానో యూరియా, డీ ఏ పీ వినియోగంపై ఫర్టిలైజర్ డీలర్లు, ఎఫ్ పీ సి సంఘం సభ్యులకు సిద్దిపేట లోని వైష్ణవి హాల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిలో యూరియా, డీ ఏ పీ చల్లడం మూలంగా పూర్తి స్థాయిలో చేలుకు అందకపోవడం తో పాటు వృధా అవుతుందన్నారు.. విచక్షణ రహితంగా వాడటం మూలంగా భూసారం దెబ్బతినడం తో పాటు అనేక అనారోగ్యాలకు కారణం అవుతున్నాయన్నారు.. డ్రిప్ ద్వారా నేరుగా చేలుకు నీళ్లు, ఎరువులు చేరుతున్నట్లు, నానో యూరియా, డీ ఏ పీ లను పిచికారి చేయడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు..నానో యూరియా, డీ ఏ పీ వినియోగం ద్వారా ఆకుల ద్వారా నేరుగా చేలుకు అందుతుందన్నారు. నానో ఉత్పత్తులను వినియోగిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్న తొగుట ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, అశోక్ రెడ్డి, ఎల్లా గౌడ్, ఒర్రెల రంగయ్య లను సన్మానించారు..ఈ సందర్భంగా భారతీయ విఫణి లో ఇఫ్కో ప్రగతిని, ఎరువుల వినియోగం, నానో ఉత్పత్తుల వినియోగం గురుంచి ఇఫ్కో స్టేట్ సేల్స్ మేనేజర్ కృపా శంకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు... కార్యక్రమం లో మార్క్ ఫెడ్ జిల్లా అధికారి క్రాంతి, సిద్ధిపేట మండల వ్యవసాయ అధికారి శ్రీ నాధ్ జిల్లా సేల్స్ మేనేజర్ చంద్రబాబు తొ పాటు ఫర్టిలైజర్ డీలర్లు, ఎఫ్ పీ సి చైర్మన్లు, సి ఈ ఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పండ్ల దుకాణాలు ఏర్పాటు

**కొల్చారం ఫిబ్రవరి 25 సిరి న్యూస్ :** శివరాత్రి పండగను పురస్కరించుకొని కొల్చారం మండలం పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద శివ భక్తుల కోసం ప్రజల కోసం పండ్ల దుకాణాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన కొల్చారంలో మెదక్, హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన పెద్ద ఎత్తున పండ్ల దుకాణాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పండ్లు కొనుగోలు చేస్తున్నారు .అత్యంత వైభవంగా శివరాత్రి సందర్భంగా ఏడుపాయల వల్ల దుర్గామాతను పెద్ద ఎత్తున దర్శించుకుని భక్తులు వెళ్తూ ఉంటారు. స్థానిక ప్రజలు సైతం మెదక్ కౌడిపల్లి వివిధ ప్రాంతాలకు వెళ్లకుండా ఎక్కడికక్కడ ప్రధాన కోడళ్ళ వద్ద దుకాణాలు ఏర్పాటు చేయడం పట్ల. ప్రజలకు అమ్మే వారికి లాభదాయకంగా ఉంటుంది





# ఏడుపాయల జాతర ఉత్సవాలకు అదనంగా నిధులు

- మరో రూ. 2 కోట్ల రూపాయలు తీసుకొచ్చా
- ముఖ్యమంత్రి తో చర్చించి నిధులను విడుదల చేయించాను
- జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు
- 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం
- బిజేపి పార్టీ చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని మేధావులు తిప్పికొడుతున్నారు
- మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు మంగళవారం మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు.మెదక్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గొన్న వివిధ సమావేశ కార్యక్రమంలో ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఉండేందుకు ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మరో 2 కోట్ల రూపాయలు అదనంగా నిధులను తీసుకువచ్చినట్లు పేర్కోన్నారు.

### జాతర ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి..

రేపటి నుండి జరగనున్న ఏడుపాయల దుర్గభవాని దేవస్థానంలో జరగబోయే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్నాటక, మహారాష్ట్రా ల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధికారులకు సూచించారు.భక్తులు స్నానాలు చేసే స్నాన గట్టాల వద్ద ముందస్తు బందోబస్తు గా గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

### జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి..

రేపటి నుండి జరగబోయే ఏడుపాయల జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని... జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి జిల్లా పోలీస్ యంత్రాంగానికి సూచించారు. ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లతో పాటు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలపై సమీక్షించాలని ఆయన సూచించారు. మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొని అదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని గ్రాడ్యుయేట్లకు పిలుపునిచ్చారు. దేశానికి నేత రాహుల్ గాంధీని రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని అన్నారు. ఒక సంవత్సరంలోనే 52 వేల ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ అని అన్నారు. రాబోయే కాలంలో జాబు క్యాలెండర్ తో పాటు మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు,నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మునిగిపోయిన నావా అని పోటీకి దూరంగా ఉందని ఎద్దేవ చేశారు. మెదక్ నియోజకవర్గానికి డైనమిక్ ఎమ్మెల్యే ఉన్నాడని మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తారని తెలిపారు. గత పాలకులు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ లను అభివృద్ధి పరుచుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర పాల్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రాడ్యుయేట్లు తదితరులు పాల్గొన్నారు.

# శేషవాహనంపై ఊరేగిన సంగమేశ్వరుడు





**ఝరాసంగం ఫిబ్రవరి 25 సిరి న్యూస్:** మొగిలి వనంలో కొలువుదీరి కోరి మొక్కిన భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మ ంగ ళ వార ం నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు స్వామి వారికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను శేష వాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు.భక్తులు దారి పొడుగునా మంగళ హారతులతో దర్శించుకుని నీరాజనాలు పలికారు.రాత్రి పల్లకి సేవ,భజనలు నిర్వహించారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి,సిఐలు శివలింగం,జక్కుల హన్మంతు,ఎస్.ఐ టి.నరేష్ గ్రామ పెద్దలు హన్మంత్‌రావు పాటీల్,మాజీ సర్పంచ్ రుద్రప్ప పాటీల్, కే. మల్లయ్య స్వామి ఆలయ అర్చకులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.